క్లుప్తంగా

సర్ సీవీ రామన్‌కు ఘన నివాళి



కొవ్వలి ఉన్నత పాఠశాలలో సైన్స్ డే అక్షర ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

దెందులూరు: సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా సైన్స్ డే వేడుకలను మండలంలో పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కొవ్వలి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్ఎల్ఎన్‌వీ శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ డే అక్షరాల ఆకృతిలో ఒదిగి సీవీ రామన్‌కు నివాళులర్పించారు. దెందులూరు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుగ్గిశెట్టి నూకరాజు ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థులు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోసపాడు ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎవీఎస్‌వీ ప్రసాద్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు గడియారాల పంపిణీ



విద్యార్థులకు గోడ గడియారాలు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ శైలజ దంపతులు

పెదపాడు: విద్యా ర్థులు చిన్ననాటి నుంచి తల్లిదండ్రులపై ప్రేమ పూర్వకంగా, గౌరవభావంతో మెలగాలని మాజీ సర్పంచ్ మెడబలిమి శైలజ జాన్సన్ తెలిపారు. పెదపాడు మండలంలోని పాతముప్పర్రుకి చెందిన మెడబలిమి కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు జాన్సన్ శైలజ దంపతులు శాల్వేషన్ ఆర్మీ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గోడ గడియారాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాల్వేషన్ ఆర్మీ మేజర్ జే వీరయ్య, జే మేరీ క్యాథరీన్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో తపస్సుకాల దీక్షలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మాలాధారులు

పెదవేగి : భక్తి శ్రద్ధల నడుమ తపస్సుకాల దీక్షలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని క్రైస్తవ భక్తులు తపస్సుకాల దీక్ష చేపట్టారు. పెదవేగి మండలంలోని వేగివాడ, విజయరాయి, న్యాయంపల్లి, దుగ్గిరాల, పినకడిమి కొప్పాక, గ్రామాల్లో కతోలిక సంఘం ఆధ్వర్యంలో వందలాదిమంది క్రైస్తవ భక్తు లు తపో దీక్ష స్వీకరించారు. బుధవారం ఉదయం వేకువజామున భక్తులు కుటుంబ సమేతంగా బయలుదేరి దేవాలయాలకు వెళ్లి దైవ సేవకుల చేతలమీదుగా దీక్షను స్వీకరించిన మాలాధారులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా విజయరాయి విచారణ గురువు దివాకర్, నడిపల్లి విచారణ గురువు రాజు, వేగివాడ విచారణ ఫాదర్ పాస్కాలిలు ప్రసంగిస్తూ ప్రభువైన క్రీస్తు శిలువలో బలియాగమవ్వడానికి ముందు 40 రోజులపాటు 'సినాయ్' పర్వతంమీద ఉపవాస ప్రార్థ నలు చేసారు. దీనిని ఆధారంగా చేసుకుని క్రైస్తవ విశ్వాసులు ఏటా 40 రోజులపాటు ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు నియమ నిష్ఠలతో నిర్వహిస్తారన్నారు.

నడిపల్లిలో... : నడిపల్లి విచారణలో ఉన్నటువంటి తొమ్మిది గ్రామాల సంఘస్తులు సంఘ విశ్వాసులు అందరు విబూది బుధవారం పురస్కరించుకుని విచారణ గురువులు రాజు ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులకు, దీక్షపరులకు జపమాల వేసి దీక్ష విధి విధానాలు తెలియజేశారు. 40 రోజులు భక్తి శ్రద్ధలతో దీక్ష పూర్తి చేయాలన్నారు.

నేడు సీతంపేటలో సచివాలయం, ఆర్‌బీకే ప్రారంభోత్సవం



సీతంపేటలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన రైతు భరోసా కేంద్రం

దెందులూరు: సీతంపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం ప్రారంభోత్సవం చేస్తారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యాలయాలను ప్రారంభోత్సవం చేస్తారని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

తల్లీబిడ్డల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- మాతా శిశు సంరక్షణ కార్డుతో విస్తృత ప్రయోజనం
- అవగాహన కల్పిస్తున్న వైద్యులు



పెదవేగి పీహెచ్‌సీలో గర్భిణికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు



మాతా శిశు సంరక్షణ (ఎంసీపీ) కార్డు

పెదవేగి : తల్లీబిడ్డల సంరక్షనకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మాతా శిశు శాఖ, ఆరోగ్య శాఖల సంయుక్త నిర్వహణలో తల్లీబిడ్డల సంరక్షణే ధ్యేయంగా గర్భం దాల్చిన రోజు నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి క్రమం తప్పని వైద్య పరీక్షలు అందేలా ప్రణాళికలు, వారి ఆరోగ్య స్థితిగతుల వివరాల నమోదు, గర్భస్థ సమయంలో చేయాల్సిన రక్త పరీక్షలు తదితర తల్లికి సంబంధించిన వివరాలతో పాటు ప్రసవ సమయంలో సరైన వైద్యం అందేలా జాగ్రత్తలు, బాలింత సంరక్షణ, పుట్టిన శిశువు సంరక్షణకు సంబంధించిన అన్ని వివరాలు తల్లి చేతిలోఉండేలా ప్రత్యేకంగా రూపొందించిన మాతా శిశు సంరక్షణ (ఎంసీపీ) కార్డులను ప్రభుత్వం అందిస్తోంది. దీంతో గర్భిణులు తమను తాము రక్షించుకునే విధంగా అన్ని వివరాలను పొందుపరచడంతో పాటుగా శిశువు జన్మించిన నాటి నుంచి ఐదేళ్లు వచ్చే వరకు చిన్నారుల ప్రమాదకర వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం అందించే వ్యాక్సిన్ల వివరాలు, అవి ఎప్పుడెప్పుడు వేయించాలనే వివరాలు వివరంగా ఉంటాయి. మహిళలల్లో ఎక్కువగా కన్పించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ లక్షణాలకు సంబంధించిన ప్రాథమిక లక్షణాలపై ఇందులో పొందుపరచడం వల్ల వాటిబారిన పడకుండా, వచ్చినా ప్రాథమిక దశలో సరైన వైద్యం పొందేలా వారికి ఉపయోగపడేలా ఎంసీపీ కార్డులను రూపొందించారు. దీనితో పాటుగా ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన, జననీ సురక్ష యోజన, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైతే ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సాయం తదితర పథకాల వివరాలు కూడా ఈ కార్డుల్లో వివరంగా ముద్రించారు. దీనితో ఈ కార్డులు బహుళ ప్రయోజనకరంగా ఉంటున్నాయి.

దెందులూరు నియోజకవర్గంలో..

నియోజకవర్గంలో పెదవేగి, దెందులూరు, పెదపాడు, మండలాలతో కలిపి గర్భిణులు బాలింతలు 2,004 మంది, మూడేళ్లలోపు చిన్నారులు 9,447 మంది, 3 నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులు 11,633 మంది ఉన్నారు. పెదవేగి మండలంలో 94 అంగన్‌వాడీ కేంద్రాలు 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దెందులూరు మండలంలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 75 అంగన్‌వాడీ కేంద్రాలు, పెదపాడు మండలంలో 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 67 అంగన్‌వాడీ కేంద్రాలు తల్లీబిడ్డల సంరక్షణకు పని చేస్తున్నాయి.

ఎంసీపీ కార్డులో పలు వివరాలు



మాతా శిశు సంరక్షణ ఎంసీపీ కార్డులు తల్లి ఆరోగ్య సంరక్షణతో పాటు బిడ్డలకు ఐదేళ్లు వచ్చే వరకు ఇవ్వాల్సిన వ్యాక్సిన్ల వివరాలుంటాయి. బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్, మీజిల్స్, విటమిన్ ఏ తదితర వ్యాక్సిన్ కార్డులో సూచించిన విధంగా చిన్నారులకు వేయించాలి. చిన్నారుల వయస్సు, ఎత్తు, బరువుల వివరాలు చార్ట్ రూపంలో ఉండటంతో బిడ్డల ఎదుగుదలలో ఏమైనా లోపాలుంటే గుర్తించి వైద్యులకు తెలియజేసి సరైన వైద్యం పొందవచ్చు. – డాక్టర్ మాధవి, మండల వైద్యాధికారి, పెదవేగి మండలం

సుందరంగా ఎంపీడీవో కార్యాలయం



ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయం

ఉంగుటూరు: ఉంగుటూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయానికి రంగులు వేశారు. గదుల లోపల సీలింగులతో తీర్చిదిద్దారు. మండల పరిషత్ నిధులు సుమారు రూ.4 లక్షలు ఈ పనులకు వెచ్చించారు. రంగులు వేయడంతో మండల పరిషత్ కార్యాలయం ఆకర్షణీయంగా మారింది. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి పాలకవర్గం ఈ పనులకు తీర్మానించి కార్యాచరణ చేపడంతో ఎంపీడీవో కార్యాలయం సుందర్భంగా రూపుదిద్దుకుంది.

సీనియర్ టైలర్ మృతికి సంతాపం

ఉంగుటూరు: టైలర్ల ఆరాధ్యుడు విలియం హోప్ అని పలువురు వక్తలు అన్నారు. బుధవారం ఉంగుటూరులో విలియం హోప్ చిత్రపటానికి టైలర్లు పూలమాల వేసి నివాళులర్పంచారు. టైలర్ల సంఘం అధ్యక్షుడు సారిక చల్లారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ టైలరు చింతలపూడి సర్వేశ్వరరావు మృతికి సంతాపం వెల్లడించారు. టైలర్స్ దినోత్సవం సందర్భంగా సెలవు పాటించారు. ముప్పన సత్యనారాయణ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు వారధి సచివాలయ వ్యవస్థ

- రూ.35.5 కోట్లతో 75 సచివాలయ భవనాల నిర్మాణం
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- దేవరగోపవరంలో సచివాలయ భవనం ప్రారంభం



దేవరగోపవరం గ్రామ సచివాలయాన్ని ప్రారభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: నియోజకవర్గంలో రూ.35.5 కోట్లతో 75 సచివాలయాలకు శాశ్వతంగా ఆధునిక వసుతులతో కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం ఉదయం దేవరగోవపరంలో రూ.47 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. సచివాలయ భవనంతోపాటు వైఎస్సార్ హెల్త్ క్లీనిక్స్, రైతు భరోసా కేంద్రాల భవనాల రూపంలో ప్రతీ పంచాయతీకి శాశ్వత ఆస్తులను ప్రభుత్వం సమకూర్చిందన్నారు.ప్రభుత్వానికి- ప్రజలకు వారధి సచివాలయ వ్యవస్థ అని ఆయన అన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు గడప వద్దకే అందుతున్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. నియోజవర్గంలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్ ఆర్థిక భరోసా కల్పించారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రూ.20 లక్షల అంచనా వ్యయంతో గ్రామ రక్షిత మంచినీటి పథకం వద్ద ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌కు సంబంధించిన మైక్రోఫిల్టర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. జెడ్పీటీసీ కోడేకాశి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ తుమ్మూరి నారాయణమ్మకృష్ణారావు, పార్టీ అధ్యక్షులు మద్దిరాల బుజ్జి, ఉపసర్పంచ్ చోడగిరి ఫణిచంద్రక, మాజీ ఉపసర్పంచ్ కందులపాటి మహేష్, మద్దిపట్ల సుబ్రహ్మణ్యం, తుమ్మూరి శ్రీనివాసరావు, మద్దిరాల పెద్దిరాజు తదితరులున్నారు.

ఘనంగా యోగలింగేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ



జోగన్నపాలెం యోగలింగేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ప్రజాప్రతినిధులు

దెందులూరు: జోగన్నపాలెంలో బుధవారం యోగలింగేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయంలో ధ్వజ, శిఖర, ఛండీశ్వర, కాలభైరవ, ద్వారపాలక, జంట నాగుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ బాదంపూడి ఫణిశర్మ ఆధ్వర్యంలో అర్చకులు రుద్రపాక చైతన్య శ్రీ సాయి దత్త శర్మ పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సొసైటీ ఛైర్మన్ పాకల పాటి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ ఛైర్మన్ అలూరి గోవిందరావు, సర్పంచ్ పసుమర్తి రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిట్టా గాం. దీతోపాటు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా రామాలయ ప్రతిష్ఠ పూజలు



ఎంపీ, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

పెదవేగి : అంగరంగ వైభవంగా నిర్వహించిన రామాలయం ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎంపీ కోటగిరి శ్రీధర్‌తో కలిసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పాల్గొన్నారు. బుధవారం పెదవేగి మండలం కొండలరావుపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ఠ మహోత్సవం, ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటు కార్యక్రమం నాయకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన ఏలూరు ఎంపీ శ్రీధర్, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి అర్చకులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎంపీ, ఎమ్మెల్యేలు ఆలయ మర్యాదలతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు, బీజేపీ నేత తపన చౌదరి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారు



సానిగూడెంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, స్థల దాత సుబ్బారావు



స్థల దాత సుబ్బారావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ప్రజాప్రతినిధులు

దెందులూరు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు రికార్డు స్థాయిలో అందిస్తున్నామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం సానిగూడెంలో సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు) ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ వంటి పాలనపరమైన భవనాల నిర్మాణంతో పాటు నవరత్న పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. చంద్రబాబు, టీడీపీ నాయకులు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగించి జగనన్న ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని అన్నారు. సర్పంచ్ శనిపల్లి రామకృష్ణ (విష్ణు) మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సానిగూడెంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకావడం ఇదే ప్రథమం అన్నారు. తన తండ్రి శనిపల్లి సుబ్బారావు సచివాలయానికి, రైతుభరోసా కేంద్రానికి, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌కు, వైద్యుల క్వార్టర్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ఉచితంగా స్థలం ఇవ్వడం ఆయనకు కొడుకుగా, గ్రామ సర్పంచ్‌గా తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకటసుబ్బారావు, కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు తోట అచ్చియ్య, నాయకులు, సానిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రాన్సిస్, నాయకులు పసుమర్తి శ్రీను, పెద్దిశెట్టి బసవయ్య, రాజేష్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొఠారు గ్రామ సర్పంచ్ విష్ణు, స్థల దాత సుబ్బారావును ఘనంగా సత్కరించారు. సర్పంచ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు.

గంగన్నగూడెంలో నూతనంగా రూ. 53.82 లక్షలతో నిర్మించిన సానిగూడెం- గంగన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణం, రూ. 36.2 లక్షలతో ఈజే రోడ్డు నుంచి గంగన్నగూడెం వరకు అభివృద్ధి చేసిన రోడ్డును ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభోత్సవం చేశారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సొసైటీ ఛైర్మన్ బోయపాటి ప్రసాద్, నాయకులు ఇరుకులపాటి సాంబశివరావు, మొటపర్తి గాంధీ, వెంకటేశ్వరరావు, బోయపాటి గణేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామ పెద్దలు, విద్యార్థులు



అన్నేవారిగూడెంలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం, టీచర్లు, చిన్నారులు

గణపవరం: విద్యార్థుల నైపుణ్యాలకు పదునుపెట్టేందుకు విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని సర్పంచ్ కుర్రెళ్ల వెంకటరత్నం అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని బుధవారం జల్లికొమ్మర యూపీ స్కూల్లో సైన్స్ టీచర్ పి. సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యావైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది, ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం, వాయు, జల కాలుష్యం నియంత్రణ, కోతుల బెడద నుండి రక్షించే మార్గాలు, సోలార్, విండ్ పవర్ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుద్దాల వెంకటేశ్వరరావు, హెచ్ఎం సుందరకుమార్, ప్రసాదరావు, శ్రీదేవి, సరస్వతి, గోపాల్, రమేష్ ఉన్నారు.

సీవీ రామన్ సేవలు ఆదర్శనీయం

భీమడోలు: నోబెల్ అవార్డు గ్రహీత, భారతరత్న, భారతదేశ భౌతిక శాస్త్రవేత సీవీ రామన్ సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలబాలికలు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నారు. భీమడోలు మానస ఇంగ్లీషు మీడియం స్కూలు, గ్రంథాలయాల్లో, అన్నేవారిగూడెం యూపీ పాఠశాలల్లో విజ్ఞాన దినోత్సాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చిన్నారులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అన్నేవారిగూడెంలో ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన దాసరి చైతన్యకృష్ణకుమార్‌ను అభినందించారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ పలు వైజ్ఞానిక అంశాలను విద్యార్థులకు వివరించారు. అన్నేవారిగూడెంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన చైతన్య కృష్ణ, మట్టా కొండరాజుకు బహుమతులు అందించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలు కుక్కల సాహితీ, పోతుబోయిన బాలప్రసన్న, నీలం భవానీలను అభినందించారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్సుతోనే సమాజాభివృద్ధి

నిడమర్రు: సమాజాభివృద్ధి సైన్సుతోనే ముడిపడి ఉందని, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్సుపై ఆసక్తిని కలిగి ఉండాలని పలువురు అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా బుధవారం గణపవరం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైన్సు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. బువ్వనపల్లి ప్రీహైస్కూల్లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు తయారు చేసిన పలురకాల నమూనాలతో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యా కమిటీ సభ్యులు, విద్యాశాఖ అధికారులు ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను అభినందించారు.

శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

గణపవరం: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ-ఏపీ) ప్రొఫెసర్ డా.ఎం.అమరేంద్రరెడ్డి అన్నారు. బుధవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సైన్సు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిట్ రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.సందీప్ విద్యార్థులకు సైన్సు అభివృద్ధిని వివరించారు. కాలేజీ ప్రిన్సిపల్ నిర్మలకుమారి, వైస్ ప్రిన్సిపల్ పి.మధురాజు, రసాయనశాస్త్ర అధిపతి శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర అధిపతి గణేష్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.